# విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 134 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజీలు : 08, వెల రూ. 2రూ/ శనివారం - 14 - డిసెంబర్- 2024


# చంద్రబాబు వెన్నంటే ఉంటా

- "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు.
- రాష్ట్రానికి తక్కువలో తక్కువగా దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు రాజకీయ సుస్థిరత ఉండాలని
- రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు.
- చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను" అని స్పష్టం చేశారు.
- ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు.




అమరావతి, డిసెంబర్ 13: రాష్ట్రానికి తక్కువలో తక్కువగా దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు రాజకీయ సుస్థిరత ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల, మత, ప్రాంతాల పరంగా కొట్టుకునే రోజులు ఇక పోయాయన్నారు. రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు. చంద్రబాబుకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుష్షుతో పాటు మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు. అలాంటి చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను" అని స్పష్టం చేశారు.

## అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ సోదరులనే అరెస్టు చేయాలి..




ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని ఆయన స్పష్టం

ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు.

జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును అరెస్టును బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. అసలు బెన్‌ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..

## స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. మిగతా..2లో

## ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం

విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం

హాజరైన పయ్యావుల కేశవ్




విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఇవాళ స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజన్-2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల ప్రసంగిస్తూ... ఈ రోజు ఎంతో చారిత్రాత్మక దినం అని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ ను నిర్దేశించే విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరిం చుకున్నామని, ఇందులో మనందరం భాగస్వాములం కావడం అదృష్టంగా భావించాలని తెలిపారు. "ఇవాళ చంద్రబాబు ఆవిష్కరించిన డాక్యుమెంట్ ఏదైతే ఉందో, అది కన్సల్టెంట్లు తయారు

## సరికొత్త చరిత్రకు నాంది




పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే..

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని సీఎం వెల్లడించారు.

ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలన్నారు.

అమరావతి, డిసెంబర్ 13: స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతా..2లో

# నాడు అలా.. నేడు ఇలా..

- ఐదేళ్లు రైతు భరోసాను సాకుగా చూపి పథకాలు, రాయితీలకు మంగళం పాడింది.
- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఐదేళ్ల అధికారంలో ఏమీ చేయని వైసీపీ,
- గత ప్రభుత్వం నుంచి రైతుకు ఆశించిన స్థాయిలో ప్రోత్సాహం దక్కలేదు.
- కేంద్రం ఇచ్చిన రూ. 6 వేలు సైతం తన ఖాతాలో వేసుకున్నారు.

## రైతులను ఘోరంగా మోసం చేసిన వైసీపీ..



అమరావతి: వ్యవసాయ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఐదేళ్లు రైతు భరోసాను సాకుగా చూపి పథకాలు, రాయితీలకు మంగళం పాడింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేసింది. మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వైపే చూడలేదు. ఇప్పుడు అధికారం దూరమయ్యేసరికి మొసలి కన్నీరు కారుస్తోంది. దగా ప్రభుత్వం అంటూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఐదేళ్ల అధికారంలో ఏమీ చేయని వైసీపీ, ఆరు నెలల్లో ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని వాదించడాన్ని రైతులు

## ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం'

# స్ఫూర్తితో మహా కుంభమేళా




ప్రయాగరాజ్: కులమతాలకు అతీతంగా ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ''ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం" అనే సందేశాన్ని సంగమ స్నానం ద్వారా దేశవాసులు చాటుతారని అన్నారు. ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారని, కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయని చెప్పారు. మహాకుంభమేళా ద్వారా దేశానికి, సమాజానికి సానుకూల సంకేతాలు వెళ్తాయన్నారు. ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమం (గంగ-యమున-సరస్వతి కలిసే చోటు)లో శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని అనంతరం జరిగిన 'మహాకుంభ్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

## ఈనెల 15న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం




తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 15న సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తామన్నారు. ఈ కారణంగా 15వ తేదీన సహస్రదీపాలంకరణ సేవను, పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. మిగతా..2లో

## అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన జగన్..




అమరావతి: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు జగన్ చెప్పారు. హైదరాబాద్ సంధ్యా థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతిచెందడం దురదృష్ట కరమని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని అల్లు అర్జున్ చెప్పారని ఫ్యాన్ పార్టీ అధినేత తెలిపారు. మిగతా..2లో

## అల్లు అర్జున్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన కేటీఆర్

తొక్కిసలాటతో బన్నీకి సంబంధం లేదని వ్యాఖ్య

బన్నీని సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదన్న కేటీఆర్




హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్ట్ పాలకుల మిగతా..2లో

## ఈ నెల 16, 17 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు




- బంగాళాఖాతంలో ఎల్లుండి మరో అల్పపీడనం
- దక్షిణ అండమాన్ సముద్రంగా మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం
- ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారుతుందన్న ఏపీఎస్డీఎంఏ

బంగాళాఖాతంలో కొన్ని రోజుల కిందట ఏర్పడిన తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడింది. ఇదిలా ఉంటే, బంగాళాఖాతంలో ఎల్లుండి (డిసెంబరు 15) మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ)

# అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తే..

# ఇప్పుడు కైలాసం చూపిస్తున్నారు..

"అర్థ రహితం"గా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు.

మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవని అన్నారు.

స్కూల్ కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారని అన్నారు.

రైతుకి 20 వేల సాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖీభవ చేశారని విమర్శించారు.




అమరావతి: కూటమి ప్రభుత్వ సారథ్యంలో చంద్రబాబు నాయుడు అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్థ రహితం"గా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఆరు నెలల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని.. మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవని అన్నారు. మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారని పేర్కొన్నారు. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేకుండా చేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు అవిగో , ఇవిగో అంటున్నారు.. స్కూల్ కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారని అన్నారు. రైతుకి 20 వేల సాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖీభవ చేశారని విమర్శించారు. ప్రతి నెల 1500 రూపాయలు ప్రతి ఆడబిడ్డకు ఇస్తామన్నారని.. ఆడబిడ్డ నిధి ఎక్కడో అడ్రస్ లేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అంటే పండుగలు, పబ్బాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 12 న తొలి సంతకం పెట్టిన నోటిఫికేషన్ కే ఇప్పటికీ దిక్కులేదని.. ఉచిత ఇసుక పథకంలో ఉచితం ఎక్కడా లేదని చెప్పారు బాబు 6 నెలల పాలన ఎలా ఉందో సోషల్‌మీడియా

## ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు




తమ పూర్వీకులు నిర్మించిన ఎర్రకోటను అప్పగించాలని పిటిషన్

పిటిషన్ దాఖలు చేసిన బహదూర్ షా జాఫర్ 2 మునిమనుమడి భార్య

ఎర్రకోటను తమకు అప్పగించాలని లేదా పరిహారం ఇప్పించాలని కోరిన వారసులు

ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. మిగతా..2లో

# అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన జగన్..

అయినా పోలీసులు అరెస్టు చేయడం సరికాదని వైసీపీ అధినేత అభిప్రాయపడ్డారు. సంధ్యా థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు సరికాదని మాజీ సీఎం జగన్ అన్నారు. మరోవైపు అల్లు అర్జున్ అరెస్టుపై వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ స్పందించారు. బన్నీని అరెస్టు చేయడం సరికాదంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ అరెస్టును వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఖండించారు. అరెస్టును తాను టీవీలో చూశానని, అలాగే మోహన్ బాబు ఇంట్లో జరిగిన న్యూసెన్స్ కూడా చూశానని ఆయన చెప్పారు. ఐకాన్ స్టార్ అరెస్టు అనేది తొందరపాటు చర్యగా తాను భావిస్తున్నట్లు బొత్స చెప్పుకొచ్చారు. ఇది పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ తప్పిదం, తొందరపాటు చర్యగా అభిప్రాయపడుతున్నట్లు ఎమ్మెల్సీ చెప్పారు. సంధ్యా థియేటర్ ఘటన జరగడం దురదృష్టకరమని, దాన్ని అందరం ఖండించినట్లు చెప్పుకొచ్చారు. తొక్కిసలాటలో మహిళ చనిపోవడంపై అల్లు అర్జున్ సైతం స్పందించారని, ఆయనా ఆవేదన వ్యక్తం చేశారని బొత్స చెప్పారు.

### అరెస్టులో రాజకీయ కోణం..

తొక్కిసలాట జరిగిన రోజు పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం ఆలోచించాలని బొత్స సత్యనారాయణ కోరారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదని హితవు పలికారు. నాయకుల ఒత్తిడి వల్లే పోలీసుల రియాక్షన్ ఉంటుందని బొత్స అన్నారు. ఇప్పుడు జరిగిన ఘటన పోలీసుల వైఫల్యం ఎందుకు కాకూడదని ఆయన ప్రశ్నించారు. చట్టాలు అందరికీ సమానమే అని బొత్స అన్నారు. గోదావరి పుష్కరాల సమయంలో జరిగిన తొక్కిసలాట మీద ఎవరిని పాయింట్ అవుట్ చేశామని బొత్స ప్రశ్నించారు. ప్రభుత్వాలు సమన్వయం పాటించాలని, సందర్భాలను చూడాలని, దూరదృష్టితో ఆలోచించాలని బొత్స కోరారు. అల్లు అర్జున్ అరెస్టుపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ సైతం స్పందించారు. అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అరెస్టు అనేది రాజకీయ కోణంలోనే జరిగినట్లు తాము భావిస్తున్నామని అమర్నాథ్ అన్నారు.

# అల్లు అర్జున్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన కేటీఆర్

అభద్రతకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. తొక్కిసలాట బాధితుల పట్ల తనకు పూర్తిగా సానుభూతి ఉందని... కానీ ఆ ఘటనలో వాస్తవంగా విఫలమయింది ఎవరని ప్రశ్నించారు. అల్లు అర్జున్ కు నేరుగా ఎలాంటి సంబంధం లేని కేసులో... ఆయనను ఒక సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదని స్పష్టం చేశారు. గౌరవం, గౌరవప్రదమైన ప్రవర్తనకు ఎప్పుడూ స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని ట్వీట్ చేశారు. ఇదే లాజిక్ తో వెళితే... హైడ్రా సృష్టించిన భయాందోళనల కారణంగా హైదరాబాద్ లో ఇద్దరు అమాయకులు చనిపోయారని... దీనికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయాలని స్పష్టం చేశారు.

# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు. వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

# ఈ నెల 16, 17 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు

వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని, ఇది ఎల్లుండికి అల్పపీడనంగా బలపడుతుందని వివరించింది. ఇది అల్పపీడనంగా మారాక, తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువగా వస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 16న నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 17న కోస్తా, రాయలసీమలో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో, రైతులు వ్యవసాయ పనుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

# అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ సోదరులనే అరెస్టు చేయాలి..

ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు అని ప్రశ్నించారు.సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే అని తెలిపారు. చర్యలు తీసుకోవాల్సింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ను ఎందుకు అరెస్టులు చేయరని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరని నిలదీశారు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని అన్నారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలని డిమాండ్ చేశారు. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని వ్యాఖ్యానించారు.

# ఈనెల 15న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం

### 16 నుంచి జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాస ప్రవచనాలు

తిరుపతి : పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని డిసెంబరు 16 నుంచి జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం జరుగుతుందని అధికారులు వివరించారు.

# అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు కైలాసం చూపిస్తున్నారు..

వేదికగా వివరించారు. "మండలానికి 3 మద్యం షాపులు.. 30 బెల్టు షాపులు. అభివృద్ధిలో 3 మాటలు 30 గ్రాఫిక్స్ డిజైన్లు".. మొదటి 5 ఏళ్లలో అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు మళ్ళీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారని షర్మిల సెటైర్ వేశారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కాస్త " బాబు షూరిటీ వడ్డింపులకు గ్యారెంటీ " లా మారిందని ఎద్దేవా చేశారు. వచ్చిన 6 నెలల్లోనే 17500 కోట్ల రూపాయలు జనం నెత్తిన వేశారని.. క్వాలిటీ మద్యం అంటూనే.. ధరలు పెంచి జనాలను పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆర్థిక భారంపై మా తప్పేం లేదంటూనే జనం నెత్తిన మోపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు సంగతి ఏంటి అని అడిగితే.. చంద్రబాబు ఇప్పటికీ చెప్తున్న సమాధానం..రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది.. వైసిపి వాళ్ళు 5 ఏళ్లు అడవి పందుల్లా మేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. గాడిలో పెట్టాలి అంటున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. వైసీపీ 5 ఏళ్ల పాలన దోపిడీ పాలన. దొంగల పాలన అనేది నిజమేనని అన్నారు. నేల, నీరు, ఖనిజం , ఒకటేంటి.. కన్ను పడిందల్లా కాజేశారని విమర్శించారు. వాళ్ళు తిన్నారు కాబట్టే.. జనాలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. మీరేదో ఉద్ధరిస్తారని మీకు పట్టం కడితే మీరు చేసేది ఏంటని ప్రశ్నించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టరా? అని నిలదీశారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ.. గత ప్రభుత్వ తప్పిదాలను అడ్డుపెట్టుకుంటూ.. 6 నెలలు కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు అని సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాలన్నారు.

# రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదు: రాజ్‌నాథ్ సింగ్.

న్యూఢిల్లీ: రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించిందని విమర్శించారు. భారత రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరిగింది. ప్రభుత్వం తరఫున రాజ్‌నాథ్ సింగ్ ఈ చర్చను ప్రారంభించారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

అమరావతి: స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి విజయవాడ నగరం వేదిక అయింది. శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.

### స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు..

స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు.. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు.

### స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం ఛలోక్తులు

స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు, అధికారులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. విజయవాడలోకి భారీ వాహనాలు రాకుండా నగరం వెలుపల నుంచే వాటి రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, గుడివాడ, పామర్రు అవనిగడ్డ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. చెన్నై- హైదరాబాద్ వెళ్లే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.



# నాడు అలా.. నేడు ఇలా.. రైతులను ఘోరంగా మోసం చేసిన వైసీపీ..

మొదటి పేజి తరువాయి

విమర్శిస్తున్నారు. విజయనగరం, డిసెంబరు 13: జిల్లా వ్యవసాయాధారితం. వరి తరువాత మొక్కజొన్న, పత్తి, వేరుశనగ పంటలను ఎక్కువగా పండిస్తుంటారు. గత ప్రభుత్వం నుంచి రైతుకు ఆశించిన స్థాయిలో ప్రోత్సాహం దక్కలేదు. తాను అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేలు చొప్పున సాయం అందిస్తానని 2019 ఎన్నికల్లో జగన్ ప్రకటించారు. అందులో రూ.7500 మాత్రమే. అందించారు. కేంద్రం ఇచ్చిన రూ. 6 వేలు సైతం తన ఖాతాలో వేసుకున్నారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సాగుకు సాయంగా ఏటా రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చింది. అమలు చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించింది. సంక్రాంతి నాటికి అమలుకు సన్నాహాలు చేస్తోంది. కాగా జిల్లాలో ప్రధాన సాగునీటి వనరులుగా తోటపల్లి, తారకరామ తీర్థసాగర్, మడ్డువలస, తాటిపూడి, వెంగళరాయసాగర్, ఒట్టిగెడ్డ ప్రాజెక్టులున్నాయి. ఇవి గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. వాటిని ముందుగా గాడిలో పెడితేనే వ్యవసాయాన్ని ప్రోత్సహించినట్టు అవుతుంది. జిల్లాలో 97,397 హెక్టార్లలో రైతులు వరిసాగు చేస్తున్నారు. మొక్కజొన్న, వేరుశనగ పత్తి, చెరకు, అపరాలు వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీటన్నింటికీ పుష్కలంగా నీరు అందించాల్సిన అవసరం ఉంది.

### కళ తప్పిన మార్కెట్ కమిటీలు..

జిల్లాలో మార్కెటింగ్ శాఖ సైతం నిర్వీర్యమైంది. గతంలో ఆర్థిక పరిపుష్టితో మార్కెట్ కమిటీలు కళకళలాడేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వాటి గోదాములను వినియోగించే పౌరసరఫరాల శాఖ, గృహనిర్మాణ శాఖలు అద్దెను సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో మార్కెట్ శాఖలో ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు ఇచ్చేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. గత ఐదు సంవత్సరాల్లో జిల్లాలో మార్కెటింగ్ శాఖకు సెస్ రూపంలో రూ.50 కోట్ల వరకూ ఆదాయం సమకూరింది. గోదాముల అద్దె రూపంలో మరి కొంత ఆదాయం వచ్చింది. కానీ ఆదాయంలో నేరుగా 45 శాతం ప్రభుత్వానికి జమ అయింది. దీంతో మార్కెటింగ్ శాఖ సిబ్బందికి సక్రమంగా జీతాలు కూడా చెల్లించలేదు. జిల్లాలో సహకార సంఘాల పరిస్థితి అలాగే ఉంది. ఉమ్మడి జిల్లాలో 112 పీఏసీఎస్‌లు ఉన్నాయి. సహకార రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నా జిల్లాలో ఆ పరిస్థితి కనిపించలేదు. పైగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రైతు సేవ కంటే వాణిజ్య ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నాయన్న విమర్శ ఉంది. చాలా వాటికి సొంత భవనాలు కూడా లేవు. రైతులు పండించే పంటలను ధర వచ్చే వరకూ నిల్వ చేయడం వీటి ప్రధాన విధి. అటువంటిదేమీ జిల్లాలో కనిపించలేదు. చాలా చోట్ల గోడౌన్ల నిర్మాణం చేపట్టగా ఎనిమిది చోట్ల మాత్రమే పూర్తయ్యాయి. ఐదేళ్లుగా రైతు భరోసా కేంద్రాల పేరు చెప్పి.. ప్రాథమిక వ్యవసాయ పరపతి సేవా సంఘాల సేవలను పూర్తిగా తొక్కిపెట్టారు. వ్యవసాయ అనుబంధరంగాలను కూడా సర్వనాశనం చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

# సరికొత్త చరిత్రకు నాంది

మొదటి పేజి తరువాయి

శుక్రవారం నాడు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల తలరాతలను, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాంది అని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని.. నేడు పనిచేస్తుంటే తెలుస్తోందన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే.. అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమన్నారు.

### బాబును ఎన్నిసార్లు మెచ్చుకున్నా తక్కువే

### వాటి ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు..

తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారని తెలిపారు. సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని సీఎం వెల్లడించారు.

### అది మంత్రంగా తయారు కావాలి..

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలన్నారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతీ ఇంటి నుంచి ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యారన్నారు. విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతీ



ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమన్నారు. ఇందులో భాగంగా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలన్నారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమన్నారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ... నీటి భద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుదుతున్నామన్నారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సత్రంగా విజన్‌లో చేర్చామన్నారు

### 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం..

సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుతం రూ.16.41 లక్షల కోట్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ జీడీపీని 2047 నాటికి 2 కోట్ల కోట్లకు తీసుకెళ్లటమే విజన్ లక్ష్యమని చెప్పుకొచ్చారు. ప్రతి ఏటా ఆర్థిక వృద్ధి లక్ష్యం 15 శాతమని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే స్ఫూర్తిదాయక విధానాలతో ముందుకెళ్తున్నామని.. అన్ని ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ జరగాలన్నారు. వస్తు రవాణ ఖర్చులు 4 శాతం నుంచి 8 శాతానికి తగ్గించేలా అంతర్జాతీయస్థాయి లాజిస్టిక్స్ తీసుకురావటం ఆరో సూత్రం లక్ష్యమన్నారు. ఇంధన వనరుల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీని తయారు చేయటం ఏడో సూత్రంలో భాగమన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సాధనే ఈ రంగం లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే ప్రతి వస్తువుకు అదనపు విలువ జోడించి గ్లోబల్ బ్రాండ్ సృష్టించి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేస్తామన్నారు. మానసిక ఉల్లాసం కావాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా స్వచ్ఛాంధ్ర ఎంతో ముఖ్యమన్నారు. శాటిలైట్, డ్రోన్, సీసీటీవీ, ఐఓటీ ద్వారా రియల్‌టైమ్ డేటాను సద్వినియోగం చేసకుంటూ స్మార్ట్ వర్క్ చేయటమే పదో సూత్రం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం

మొదటి పేజి తరువాయి

చేసిన పుస్తకం కాదు. దీనివెనుక చంద్రబాబు రాత్రింబవళ్లు పడిన శ్రమ ఉంది. సచివాలయంలో గంటల తరబడి ఉంటూ, భోజనం కూడా చేయకుండా, శాఖలవారీగా... ప్రజలకు ఏం కావాలన్నదానిపై ఆయన తన ఆలోచనలను విజన్ డాక్యుమెంట్ రూపంలో తీసుకువచ్చారు. చంద్రబాబు ఆలోచనలకు ప్రతిరూపమే ఈ విజన్ డాక్యుమెంట్-2047. దేశంలో విజన్ డాక్యుమెంట్లకు మూల పురుషుడు ఎవరంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబే. 1994లో ముఖ్యమంత్రి కాగానే విజన్-2020 డాక్యుమెంట్ తయారు చేస్తే, అప్పటి ప్రతిపక్ష నేతలు ఎంతో అపహాస్యం చేశారు. ఆనాడు ఐటీ విప్లవం అందిపుచ్చుకోవడానికి ఇంటర్నెట్ కావాలి అంటే... ఇంటర్నెట్ కాదు పంపు సెట్ కావాలన్నారు. ఇవాళ ఆ పంపు సెట్ నే ఇంటర్నెట్ ద్వారా నడిపే దశకు మనం చేరుకున్నామంటే అందుకు కారణం చంద్రబాబు. ఈ విజన్ డాక్యుమెంట్ అంటే ఏ కంప్యూటరో కాదు... కాడి పట్టిన రైతన్నకు ఏం కావాలి? పొలంలో పనిచేసే కూలీకి ఏం కావాలి? వారి పిల్లలకు ఏం కావాలి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎలా ఎదగాలి అనేది ఆలోచన చేసేదే ఈ విజన్ డాక్యుమెంట్-2047. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకోవాలని నాడు విజన్-2020లో పేర్కొంటే చాలామంది నవ్వారు. కానీ ఇవాళ దాని ఫలితాలు చూస్తున్నాం. ఆనాడు కేవలం 10 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే, విజన్-2020 అనంతరం వాటి సంఖ్య 250కి పెరిగింది. అందులో చదువుకున్న పిల్లలు ఐటీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నారంటే అదీ విజన్ డాక్యుమెంట్. అమెరికాలో అత్యంత అధికంగా సంపాదించేవాళ్లు ఎవరంటే... మన తెలుగు పిల్లలే... అందుకు కారణం చంద్రబాబు విజన్-2020. ఆ విజన్ కు ప్రబల తార్కాణం హైదరాబాద్ రూపంలో మన కళ్ల ముందే ఉంది. దాని మీద కూడా అనేక భాష్యాలు చెప్పారు. నిజాం కట్టిన హైదరాబాద్ ను చూశాం... బ్రిటీష్ వాళ్లు ఏర్పరచిన సికింద్రాబాద్ ను చూశాం.... మన కళ్ల ముందు చంద్రబాబు తీసుకువచ్చిన సైబరాబాద్ ను ఇవాళ చూస్తున్నాం.... ఆ సైబరాబాద్ ఇచ్చిన లక్షల ఉద్యోగాలను కూడా చూస్తున్నాం... ఆ లక్షల ఉద్యోగాలతో బాగుపడిన మన కుటుంబాలను కూడా చూస్తున్నాం... అదీ విజన్ అంటే... అదీ నాయకత్వం అంటే! పరిపాలన అంటే ప్రజావేదికలను కుప్పకూల్చడం కాదు... పారిశ్రామికవేత్తలను తరిమేయడం కాదు... జల వనరుల ప్రాజెక్టులను నిలిపేయడం కాదు, రహదారులను గుంతలమయంగా చేయడం కాదు, పేదలను పట్టించుకోకపోవడం కాదు... అన్ని వర్గాలను అభివృద్ధి దిశగా నడిపించడమే నాయకత్వం. హైదరాబాద్ ఇవాళ ఒక విశ్వనగరంగా ఎదిగింది. ఆ నగర భవిష్యత్ ను తీర్చిదిద్దిన చంద్రబాబు మాత్రం ఒక యోగి లాగా నిర్లిప్తంగా తన పని తాను చేసుకుపోతున్నారు. ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని కలలు కంటున్నారు. లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్న ఆ నాయకుడిని చూస్తుంటే చేతులెత్తి నమస్కారం చేయాలనిపిస్తుంది. మనందరం ఏడింటికి లేచి, పనులు చూసుకుని మళ్లీ రాత్రి తొమ్మిదింటికో, పదింటికో టీవీ చూసి పడుకుంటే... ఒక్క మనిషి మాత్రం ఈ రాష్ట్రం కోసం పనిచేస్తూనే ఉంటాడు. ఎన్నోసార్లు ఆయన సెక్రటేరియట్ లోనే రాత్రి భోజనం చేశారు. ఎవరి కోసం ఇదంతా! ఈ జీవితం అనేది ప్రజలకే అంకితం అని చంద్రబాబు నిశ్చయించుకున్నారు" అంటూ పయ్యావుల వివరించారు.

# చంద్రబాబు వెన్నంటే ఉంటా

మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలో ఉన్న అన్ని స్థాయిల్లో నాయకులు చంద్రబాబుతో తానెలా కలిసి పనిచేస్తున్నానో అలాగే సమష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. అప్పుడప్పుడు కొన్ని సమస్యలున్నా వాటిని అధిగమించి వెళ్లటమే ప్రజలు మనకిచ్చిన ఎన్నికల ఫలితాన్ని సాకారం చేయటం అని అన్నారు.

### చంచల్‌గూడ జైలుకు అల్లు అర్జున్

వేదిక మీద ఉన్న వాళ్లమంతా ఒకే మాట మీద ఉన్నాం, చంద్రబాబు వెన్నంటే ఉన్నామని తెలిపారు. అంతా కలిసి ప్రధాని మోదీ కనే వికసిత్ భారత్ కలను సాకారం చేస్తామన్నారు. మోదీ ఆకాంక్ష నెరవేరాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయకత్వంలో బలంగా ఉండాలని తెలిపారు. అద్భుతమైన 2047 విజన్ సాకార యాత్రలో చంద్రబాబు వెన్నంటే ఉంటా అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

### మహా సంకల్పం...

ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. చంద్రబాబు ఆయన కోసం కలలు కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం కలలు కన్న మహానాయకుడని విజన్ 2020 ఫలితాల ద్వారా అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్‌ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు. "చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం ఎంతో గర్వంగా ఉంది" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.



## అన్నదాతకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం లో పాల్గొన్న వైసిపి నేతలు

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, డిసెంబర్ 13.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు "అన్నదాతకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ"చంద్రబాబు సర్కారు మోసాలపై అన్నదాతలకు అండగా శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా నాయకులతో, కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో మాజీ మంత్రి విడదల రజిని, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(మాచర్ల) , మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి(నర్సరావుపేట) ,కాసు మహేష్ రెడ్డి(గురజాల), బొల్లా బ్రహ్మనాయుడు(వినుకొండ) ,నంబూరు శంకర్ రావు మరియు పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, డిసెంబర్ 13.మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 14 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.19 లక్షల 46 వేల 96 రూపాయల విలువ కలిగిన చెక్కులను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈనెల 15న మాచర్లలో నూతనంగా ప్రారంభోత్సవం కానున్న విజయలక్ష్మి మార్బుల్, గ్రానైట్స్, టైల్స్ శానిటరీ

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 13.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ లో ఈనెల 15వ తేదీ అనగా ఆదివారం నూతనంగా విజయలక్ష్మి టైల్స్, మార్బుల్స్ , గ్రానైట్స్ %డ% శానిటరీ షాపు ప్రారంభోత్సవం కలదు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యాగంటి మల్లికార్జునరావు, యెనుముల కేశవరెడ్డి, ఎరమల రామచంద్రా రెడ్డి, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తమాసు బ్రహ్మరావు, నక్షత్ర ప్రసాదరావు హాజరు కానున్నారు. కావున మిత్రులు, శ్రేయోభిలాషులు మా ఆహ్వానం మేరకు తప్పక రావలసిందిగా ఏపీడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు, కాకతీయ దినపత్రిక పల్నాడు జిల్లా ఇన్చార్జ్ కొత్తమాసు శ్రీరామమూర్తి కోరుతున్నారు.



## నల్లగుట్ట పల్లి నందు ప్రభుత్వ రెవెన్యూ సదస్సు ముఖ్య అతిదిగా జిల్లా జాయింట్ కలెక్టర్. ఆదర్శ్ రాజేంద్రన్

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14

రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను భూ సమస్యలు మరియు కొత్త అసైన్డ్ భూ సమస్యలపై వెంటనే పరిష్కరించాలని రైతులకు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా తొందరగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారుమరియు మండల రెవెన్యూ తాసిల్దార్ ఎన్ రామానుజులుగ మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు భూ సమస్యగాని 1.%దీ%.సమస్య కానీ పెన్షన్ల విషయం భూమిలేని నిరుపేదలకు భూమి పట్టా ఇచ్చు విషయము మరియు ఇతర సమస్యలు ఉన్న తక్షణమే తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తాము ఎమ్మార్వో ఆఫీస్ నందు పరిష్కారం కానీ సమస్యను ఆర్డీవో ఆఫీస్ నందు గాని జెసి ఆఫీస్ నందు గాని తక్షణ మే పరిష్కారం చేస్తారని ఆయన చెప్పారు మరియు నోడల్ ఆఫీసర్ %ూ%. మనీ గారు మాట్లాడుతూ రెవెన్యూ సర్వీస్ ద్వారా ప్రజలకు సమస్యలు ఏవైనా ఉన్న త్వరగా పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు మరియు లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని విధాల సహాయక సహకారాలు ఉంటాయని ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ రామాపురం మండల తాసిల్దార్ రామాంజులు రామాపురం S.I.సుధాకర్ రెడ్డి నోడల్ ఆఫీసర్%ూ%. మణి రామపురం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి నల్లగుట్ట పల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి మరియు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి వెంకటసుబ్బయ్య మరియు మండల రెవెన్యూసిబ్బంది మరియుసచివాలయం సిబ్బంది పోలీస్ సిబ్బందిఇతర అధికారులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రైతుల గురించి మాట్లాడే అర్హత ఈ వైసీపీ పార్టీకి గాని నాయకులకు గాని లేదు: జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 13.మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు జరిగి ఆరు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ మంచి పరిపాలన కొనసాగుతున్న తరుణంలో వైసిపి పార్టీని నాయకులను ప్రజలు మర్చిపోతారేమోనని ఉనికిని కాపాడుకునే తాపత్రయం వైసిపి పార్టీ చేస్తుందని గత ఐదేళ్లు అధికార మదంతో అధికారమనే మత్తులో ఆరాచక పరిపాలన చేసి ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరాన్ని నాశనం చేసి రైతులకు రావలసిన సబ్సిడీ తైవాన్ స్ప్రేయర్లు డ్రిప్ ఇరిగేషన్ వంటి సబ్సిడీ రైతాంగానికి అందకుండా చేసి మాచర్ల నియోజకవర్గంలో వరికెపూడిసెల ను శంకుస్థాపనకే పరిమితం చేసి ధర్మవరం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కావాలనే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిందని కక్ష తోటి నిలిపివేసి రైతాంగాన్ని ఇబ్బంది పెట్టిన ఈ వైసీపీ పార్టీ, ఈ నాయకులు ఈరోజు అవన్నీ మరిచి టైంపాస్ రాజకీయాలు చేస్తున్నారని గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు 3000 మంది ఆత్మహత్య చేసుకుంటే జనసేన పార్టీ అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బుతో రైతాంగాన్ని ఆదుకున్న మాట వాస్తవం కాదా మాచర్ల నియోజకవర్గంలో 40 కుటుంబాలను ఆదుకున్న మాట వాస్తవం కాదా గత ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి ఎక్కడ మీటింగ్ పెట్టిన ఆ చుట్టుపక్కల



నియోజకవర్గాలకు కరెంటు నిలిపివేసి రైతులను బలవంతంగా జగన్ రెడ్డి మీటింగ్ లకి తరలించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఇన్ని తప్పులు చేసి ఈరోజు చిల్లర రాజకీయాలు, టైం పాస్ రాజకీయాలు చేస్తున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మోడీ సహకారంతో ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, రైతాంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి కంకణం కట్టుకొని ఒక యజ్ఞంలా పనిచేస్తున్నారని ఈ యజ్ఞాన్ని ఈ వైసీపీ రాక్షసులు ఏమీ చేయలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య, కేసానుపల్లి కృష్ణబాబు, కొమరలాల, కొప్పుల వెంకటరమణ, వినోద్, ఆకుల జగదీష్, పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు ద్వారానే భూ సమస్యల పరిష్కారం. తహసిల్దార్ శ్రీనివాసులు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్**

లక్కిరెడ్డిపల్లి.. జన సముద్రం న్యూస్ డిసెంబర్ 14

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు గ్రామంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది . తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు రెవెన్యూ సదస్సులు మంచి వేదికని తెలిపారు. మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ మీ భూమి- మీ హక్కు కార్యక్రమం క్రింద జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో భారీగా భూ ఆక్రమణలు జరిగాయని అందుకోసం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ఫ్రీ హెూల్డ్, మ్యూటేషన్, 22ఏ, డీకేటీ రిసర్వే ఇతర రెవెన్యూ సమస్యల పైన దృష్టి సారించాలని, రెవెన్యూ సదస్సులో వచ్చినటు వంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ




కార్యక్రమం లో మండల తాసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, డి ఆర్ డి ఏ పిడి సత్య నారాయణ, మండల సర్వేయార్ మదన్ మోహన్, రెవెన్యూ సిబ్బంది మరియు రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ జయ రాములు, రామ్మోహన్ రెడ్డి, బాబు, సయ్యద్ మక్సుద్, ముక్తర్ అహ్మద్, ఓబులేసు, గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులు కి రారు ఎక్కడుంటారో ఎవరికి తెలియదు చరవాణి కూడా దొరకని చట్టి గ్రామపంచాయతీ వ్యవసాయ అధికారి రవితేజ

**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని మండల వ్యవసాయ అధికారి.**

**మాకు ఇటువంటి వ్యవసాయ అధికారి మాకు వద్దంటున్న గిరిజన రైతులు.**

జన సముద్రం న్యూస్ చింతూరు డిసెంబర్ 13, 2024:-

చట్టి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన రైతులకు చట్టి పంచాయతీ వ్యవసాయ అధికారి రైతులకు ప్రభుత్వం నుంచి వస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు ఎరువులు అందించడంలో విఫలమయ్యారు. చట్టి పంచాయతీ ఎరువులు వచ్చిన విత్తనాలు వచ్చిన పక్క పంచాయతీలో ఉన్నటువంటి మామిల గూడెం తరలించి అక్కడ నిలువ చేస్తుండటంతో ప్రజలు కు అందుబాటులో లేకపోవడం అక్కడికెళ్లి తెచ్చుకోవటం కూడా రైతులకు చాలా ఇబ్బందికరంగా మారింది. విత్తనాలు ఎరువులు వచ్చిన విషయం కూడా ఇక్కడ ఉన్నటువంటి గిరిజన రైతులకు తెలియదు అలాగే వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేటుగా విత్తనాలు కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తున్న తరుణంలో వరదలు వచ్చి వంట ను ముంచి నాశనం చేస్తే సర్వే చేయకుండా విధులకు రాకుండా ఎక్కడో కూర్చొని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో చాలామంది రైతులకు పంట నష్టపరిహారం రాలేదు అని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం చేసి పంటకు చేతికి వచ్చి ధాన్యం అమ్ముకుందామంటే గోనెసంచులు కోసం రైతులు ఆఫీసుకు వద్దకు వెళ్తే ఆఫీసులో ఉండరు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరు ప్రజలకి అందుబాటులో ఉండరు గ్రామ వ్యవసాయ అధికారి రవితేజ ఇతనిపై గ్రామ ప్రజలు మండల వ్యవసాయ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో చట్టి గ్రామస్తుడు తుర్రం రామ్ కోటి ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.





## మాచర్ల లో వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ఏర్పాట్లు



జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 13. మాచర్ల పట్టణం లోని ప్రధాన రహదారి పై వడ్డే ఓబన్న విగ్రహం త్వరలో ఆవిష్కరించడానికి పనులు చేపట్టినట్లు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.





## 24, 25వ వార్డు సచివాలయంలో జరిగిన యు హెచ్ ఎస్ ఎన్ సి సమావేశం

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 13. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24, 25వ వార్డు సచివాలయం లో అంగన్వాడీ, శిశు సంక్షేమం, వార్డు ప్రజల ఆరోగ్యం గురించి యుహెచ్ఎన్ సి మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో25 వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోమటి వీరు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం లిల్లీ పుష్ప, ఆశావర్కర్ విజయలక్ష్మి , వెల్ఫేర్ సెక్రటరీ రమణ, శానిటేషన్ సెక్రటరీ నాయక్, జనసేన లక్ష్మణ్ ,అమరలింగం పాల్గొనటం జరిగింది.



## ఉప్పుతోళ్ళ శివ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జూలకంటి అక్కిరెడ్డి

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 13.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని టిడిపి కార్యకర్త ఉప్పుతోళ్ల శివ జన్మదిన వేడుక జరిగింది. ఈ జన్మదిన వేడుకలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉప్పుతోళ్ల శివ కు కేక్ కట్ చేసి తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి తో పాటు పలువురు టిడిపి యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పామిడి లో ఘనంగా గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న పామిడి కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు**

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13 ( పామిడి )గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా పామిడి హైవే నందు 4,వార్డ్ రవి యువసైన్యం ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా సమక్షంలో గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కత్రిమల ప్రభాకర్ చౌదరి, గౌస్ పీరా చేత 4 వార్డు రవి కేక్ ను కట్ చేపించి గుమ్మనూరు ఈశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ 4,వార్డు టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## హనుమాన్ వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13

రాజంపేట పట్టణం నందు పుల్లంపేట మండలం బావికాడపల్లి గ్రామ వాస్తవ్యులు శవన సుబ్బరాయుడు నాయుడు గారి ఆహ్వాన%శీ% మేరకు హనుమాన్ వ్రతం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించబడింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి ముక్కా వరలక్ష్మి వారు కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా "పామిడి ఇంచార్జ్" జన్మదిన వేడుకలు

### -జనసేన సీనియర్ కార్యకర్తలు, నక్కల రామాంజనేయులు



స్థానిక పామిడి పట్టణం, ఎద్దులపల్లి సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి అనంతరం గుంతకల్లు శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం, తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజుని పామిడి జనసేన పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు వేడుకను ఘనంగా జరిపారు."ఎన్డీఏ కూటమి" నాయకులు తెలుగుదేశం పార్టీ పెద్దల సమక్షంలో కత్రిమల ప్రభాకర్, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, ముసలి రెడ్డి, జింకల సంజీవ, బొమ్మ మోహన్, గోపాల్, కుమారు, కరూర్ శివ, బిజెపి లక్ష్మీదేవి జనసేన పార్టీ,సీనియర్ కార్యకర్తలు నక్కల రామాంజనేయులు,సూర్యనారాయణ,వడ్డే రాము, వీర ప్రతాప్, రాజు,గుళ్ళ పాలెం నాగేంద్ర షేక్షావలి,మురళి, సందీప్, నక్కల నవిన్, రవితేజ,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏపీలో ఇళ్లు లేని పేదలకు శుభవార్త చెప్పిన సీఎం

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన పేదలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు సీ ఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశం లో ప్రకటించారు. '2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తాం. స్థలాలు లేని పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు మంజూరు చేస్తాం. ఇళ్ల నిర్మాణానికి ఎస్సీలు, చేనేతలకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు ఇస్తాం. వైసీపీ వదిలేసిన నిర్మాణాలనూ పూర్తి చేస్తాం' అని ఆంధ్రప్రదేశ్ సీ ఎం స్పష్టం చేశారు.





## రైతుల సమస్యలపై కదం తొక్కిన వైఎస్ఆర్సిపి జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13 ( పామిడి )

అనంత రైతుల కోసం ర్యాలీ లో పాల్గొన్న గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై.వెంకటరామరెడ్డి కుమార్తె వై.నైరుతి రెడ్డి గుంతకల్ నియోజకవర్గ పట్టణం మరియు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు రైతు కోసం కదం తొక్కిన అనంతపురం "కూటమి ప్రభుత్వంపై వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కదం తొక్కిన రైతులు. చంద్రబాబు నాయుడు రైతులని దారుణంగా మోసం చేయడాన్ని ఎండగడుతూ శుక్రవారం రోజున అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం వైయస్సార్ విగ్రహం నుంచి కలెక్టరేట్ ఆఫీసు వరకు జిల్లా వైసీపీ నాయకులు మరియు రైతులతో కలిసి నిరసన ర్యాలీ లో పాల్గొన్న గుంతకల్ యువ నాయకురాలు నైరుతి రెడ్డి. మాజీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ వీర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి,ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు.. పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే రైతులకు ఇవ్వాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు జిల్లా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామిడి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆ రెండు రాజకీయ పార్టీల వైఖరి వల్లే మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడింది: గుండాల సైదులు యాదవ్.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 13.

మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి ఆ రెండు రాజకీయ పార్టీల వల్లే కుంటుబడిందని, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గుండాల సైదులు యాదవ్ శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ ప్రాంతం మీద వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో కనబడుతుందనీ, సంపాదన ఉన్నత వర్గాలకు వరంలా మారి, ఇక్కడున్న పేద వర్గాలకు శాపంలా అయిపోయిందని అన్నారు.నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి, వైసిపి వారు చేసిన వ్యాఖ్యలు సవాల్కి , ప్రతి సవాల్ సోషల్ మీడియాకు తప్ప, వీళ్ళ యొక్క ఆచరణ ఎక్కడ కనిపించట్లేదు. ఎయిర్పోర్ట్ దగ్గర భూములపై వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదన ఉందని, టిడిపి వారు వైసీపీ మీద వ్యాఖ్య చేశారు. అధికారానికి ముందు ఇదే మాట, అధికారం తర్వాత ఇదే మాట, ఇది ఎంతవరకు సమంజసం. అధికారం చేతిలో ఉంచుకొని అక్రమ సంపాదనను వెలికి తీయాల్సిన బాధ్యత, ఆ సంపాదన పేద ప్రజలకు ఇచ్చే బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యే పైన ఉంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల భాగం ఒక్క రూపాయి కూడా బడ్జెట్ కేటాయించకపోవడం ఏమిటి. వరికపూడిసెల ఎలా ముందుకువెళుతుంది. గ్రామాలు వదిలి వెళ్ళిన కుటుంబాల పరిస్థితి ఏంటి, అని రెండు రాజకీయ పార్టీల వైఖరి ఒక్కటే అని దుయ్యబట్టారు. ఈ రాజకీయాలకు మధ్య నలుగుతున్న ప్రజలకు బీఎస్పీ అండగా వుంటుందని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు, మరియు మాచర్ల కన్వీనర్ గురజాల అప్పారావు తదితర పార్టీ శ్రేణులు పాల్గొనారు.



## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - సీయం సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13, రెంటచింతల.

పేదలకు కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం అదించాలనే లక్ష్యంతోనే సీయం సహాయనిధి పథకం రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. రెంటచింతల గ్రామానికి చెందిన శీలం చిన్న రత్నానికి 90,000 రూపాయల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఓరుగంటి ఇన్నారెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ పై క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టి పెట్టాలి

జన సముద్రం న్యూస్ రెంటచింతల, డిసెంబర్ 13.రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నిర్ణయించిన నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ కె నగేష్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి నీటి సంఘాల ఎన్నిక నిర్వహణపై అవగాహన కల్పించారు. నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే సిబ్బందిని ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ పై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశం మీద దృష్టి పెట్టి అవగాహన పెంపొందించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య, వివాదం తలెత్తకుండా ఎన్నికలు నిర్వహించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సున్నితమైన ప్రక్రియ కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఏయే స్థాయిలో అధికారి ఏం చేయాలని, వారి విధి నిర్వహణకు సంబంధించిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి, ఆర్ ఐ పల్లా రామకృష్ణ , మండల స్థాయి సచివాలయం ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## 14న జాతీయా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### లోక్ అదాలత్ ల వలన సమయం డబ్బు ఆదా అవుతుంది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్.డి.హేమంత్ కుమార్

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 13 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం 14న పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని డాక్టర్.డి.హేమంత్ కుమార్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు. ఇట్టి లోక్ అదాలకు కక్ష దారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ తమ కేసులను రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. తేదీ : 14 డిసెంబర్ 2024 శనివారం రోజున జరగబోయే లోక్ అదాలత్ లో మోటార్ వాహన చట్టాలకు సంబంధించిన కేసులు , కుటుంబ తగదాలకు సంబంధించిన కేసులు , మున్సిపాలిటీ కేసులు , రెవిన్యూ కేసులు , ఈ పార్టీ కేసులు , మొదలగు అన్ని కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లలో ఇచ్చిన తీర్పులకు మళ్లీ ఎటువంటి ఆప్పీల్ ఉండదని తెలిపారు. లోక్ అదాలత్ ల వలన సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. శనివారం రోజు జరగబోయే లోక్ అదాలత్ ల కొరకు10 బెంచ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు.



## మాచర్ల పట్టణంలోని విద్యుత్ వినియోగదారులకు ప్రజలకు విన్నపం.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 13. మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో (14.12.2024) రెండవ శనివారం 33/11Kv సబ్ స్టేషన్లు, మరియు 11Kv lines మెయిన్టైన్స్ పనులు నిమిత్తము, మాచర్ల పట్టణంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలదు. కావున ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరుచున్నామనీ, మాచర్ల పట్టణ విద్యుత్ శాఖ వారు తెలియజేశారు.



## అడవుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన -:జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

భవిష్యత్తుకు అడవులను, వన్యప్రాణులను కాపాడుకుందామని అటవీ శాఖ అధికారులు సూచించారు. జన్నారం మండలంలోని రోటిగూడా గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం జన్నారం పట్టణంలోని ఈఈసి సెంటర్, బటర్ఫ్లై, తదితర సెంటర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్వేను పరిశీలించి సూచనలు చేసిన ఎంపీడీవో-:జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని రాంనగర్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సిబ్బందికి ఎంపీడీవో శశికళ సూచనలు చేశారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల యాపులో వచ్చిన పేర్లు ఆధారంగా మండలంలోని పోన్కల్ గ్రామ ఈవో రాహుల్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని రామ్ నగర్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహిస్తున్నారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీడీవో శశికళ అక్కడికి వెళ్లి సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవో రాహుల్, సిబ్బంది ఉన్నారు.



## హైకోర్టుకు వెళ్లిన అటవీ అధికారులు

జన్నారం రిపోర్టు జన సత్రం న్యూస్ డిసెంబర్ 13

లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ అటవీశాఖ అధికారులు హైకోర్టుకు వెళ్లారు. బియ్యాల లింగన్న అనే కాంటాక్ట్ కార్మికుడిని అధికారులు తొలగించారు. దీంతో ఆయన లేబర్ కోర్టుకు వెళ్లగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే హైకోర్టు తీర్పును అధికారులు అమలు చేయకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం ఉదయం జన్నారం పట్టణంలోని ఎఫ్డిఓ కార్యాలయ ఫర్నిచర్ ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అటవీశాఖ అధికారులు హైకోర్టుకు వెళ్లారు. లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును నిలుపుదల చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని స్థానిక ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.



## ఎఫ్డిఓ కార్యాలయం ఫర్నిచర్ జప్తు

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13జన్నారం పట్టణంలోని అటవీశాఖ ఎఫ్డిఓ కార్యాలయం ఫర్నిచర్ ను, సామాగ్రిని కోర్టు సిబ్బంది జప్తు చేశారు. బియ్యాల లింగన్న అనే కాంటాక్ట్ కార్మికుడ్ని అధికారులు గతంలో తొలగించారు. దీంతో ఆయన లేబర్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పునిస్తూ ఉద్యోగాల్లోకి తీసుకొని బకాయి వేతనాన్ని చెల్లించాలని ఆదేశించింది. అయితే అటవీ అధికారులు పట్టించుకోకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం ఉదయం ఎఫ్డిఓ కార్యాలయానికి వచ్చి రూ.10 లక్షలు విలువ చేసే ఫర్నిచర్ తో పాటు సామాగ్రిని జప్తు చేశారు.



## నేతకాని కులస్తులకు,నేతకాని అభివృద్ధి కోసం, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. -: డి వెంకటేష్ నేత



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

నేతకాని కులస్తుల అభివృద్ధి కోసం నేతకాని డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. హైదరాబాదులో నేతకాని భవనం నిర్మించాలి. నేతకానిలకు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యేకంగా 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఏజెన్సీలోని నేతకాని కులస్తులకు అనేకమైన ఇబ్బందులు ఉన్నవి కావున నేతకానిలకు గిరిజనులకు ఉన్నటువంటి హక్కులు మా జాతి కల్పించాలి. మాకు ఎమ్మెల్యే ఎంపీలు లేరు కావున నేత కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా నామినేట్ పదవులు ఇవ్వాలి జిల్లా వ్యాప్తంగా జిల్లాకు ఒకటైన నామినేట్ పదవులు ఇవ్వాలని కోరుతున్నాము. నేతకాని కులస్తుల సమస్యలు పరిష్కరించి మా కులానికి అన్ని విధములుగా ఆదుకోవాలి రిజర్వేషన్ 28% పెంచాలి అని లేఖలు రాసి హైదరాబాదులో చెన్నూర్ ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి రాజగోపాల్ రెడ్డిలను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ ప్రహరీ గోడను నిర్మించండి

### మార్కెట్ చైర్మన్ యాట గీతకు కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ వినతి అందజేత

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు గుర్రం గుట్ట కాలనీ ని అనుసరించి ఉన్న మార్కెట్ ప్రహరీ గోడ ఇటీవల వర్షాలకు కూలిపోయింది, దీంతో వ్యవసాయ మార్కెట్ యార్డులోకి పందులకు ఆవాస కేంద్రంగా ఏర్పడి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వినతి పత్రంలో తెలిపారు. అదేవిధంగా మార్కెట్ ప్రహరీ గోడ కూలిపోవడంతో పాములు కూడా కాలనీలోకి వస్తున్నాయని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ దృష్టికి కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ తీసుకువెళ్లారు, సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రహరీ గోడను పరిశీలించి. అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ దివ్య తెలిపారు, వినతి అందించిన వారిలో కాలనీవాసులు పాలాది శ్రీనివాస్, లింగంపల్లి అశోక్, తోట మల్లేష్,తోట నందు, శ్రీశైలం యాదవ్, బ్రహ్మం. మైకం వెంకటేశ్వర్ రెడ్డి. ప్రకాష్. నరసింహ గౌడ్. గంజి శ్రీను. శ్రీనివాస్ చారి. తదితరులు పాల్గొన్నారు




## పేద ప్రజల మెరుగైన వైద్యం కోసమే ముఖ్యమంత్రి సహాయ నిధి

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వివిధ గ్రామాలకు గ్రామానికి చెందిన పలువురికి శుక్రవారం సీఎంఆర్ చెక్కులు తన క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే . మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకొని హాస్పిటల్ బిల్స్ ప్రభుత్వానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను శుక్రవారం అందించడం జరిగింది కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి . చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య. రాంపూర్ మాజీ ఎంపిటిసి టి. వెంకటయ్య. వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి విష్ణు గౌడ్ నాయకులు కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమానికి హాజరైన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ గ్రామపంచాయతి మాజీ వార్డు సభ్యులు మంగ లత – లింగేష్ ల నూతన గృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండీ.దస్తగిరి,మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధానకార్యదర్శి మన్నే బాలరాజు,నాయకులు ఓవల్దస్ లక్ష్మణ్,మంగ అశోక్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,తుమ్మల నరసింహ రెడ్డి,కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆశీర్వాదం తీసుకున్న అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహు

### భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆశీర్వదించిన మంత్రి



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్13:

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన శనిగరపు సాహు గత రెండు నెలల క్రితం జరిగినటువంటి యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో శుక్రవారం రోజున హైదరాబాద్ లో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఆశీర్వదించినటువంటి పోన్నం ప్రభాకర్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆశీర్వదించారని తెలిపారు.అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ప్రజలకు ప్రజా పరిపాలన అందించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అన్ని హామీలు నెరవేర్చమని వ్యవసాయ రంగానికి24 గంటల తోపాటు ఎన్నికల్లో చెప్పినట్టుగా సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రూపంలో రైతులకు నగదును అందించడమైనదని అలా బోనస్ అందించడం చాలా సంతోష్ దాయకమైన విషయమని రైతులు సంతోషపడుతున్నారని తెలిపారు సంక్రాంతి పండుగ పర్వదినాన రైతులకు కానుకగా ఇవ్వబోతున్నటువంటి రైతుబంధు ఎకరాకు 7500 అందించడం జరుగుతుందని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము వడ్డీలేని రుణములు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడం జరిగిందని నూతన సంవత్సర కానుకగా రైతుబంధు తో పాటుగా వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 అందించడం జరుగుతుందని ప్రతిపక్ష నాయకులు ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను చూసి జీర్ణించుకోలేక 9 సంవత్సరాలు పరిపాలన చేసి ఏ ఆకాంక్ష కొరకైతే పోరాడినామో అలా సాధించుకున్నటువంటి తెలంగాణలో తెలంగాణ తల్లి విగ్రహము అధికారికంగా చేపట్టకుండా చిన్నచూపు చూసి వదిలేసిందని కానీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారికంగా కవులు కళాకారులు మేధావులు ఆలోచన విధానాలతో డిసెంబర్ 9వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తే జీర్ణించుకోలేక రాజకీయాలు చేస్తున్నారని అలాంటి మతిస్థితం కోల్పోయి చిల్లర రాజకీయం చేస్తున్నటువంటి వ్యక్తులకు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..ప్రతిపక్ష నాయకులు ప్రజలకు అవసరమైనటువంటి విద్య వైద్యం సంక్షేమంలో అందించే విషయాలకు సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని అన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**- సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలి**

**- సర్వే ను పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 (జన సముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని తాజా మాజీ గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. శుక్రవారం చందాయిపేటలో ఇందిరమ్మ గ్రామ కార్యదర్శి రాధా తో కలిసి ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ



తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కార్యదర్శి రాధా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొజామిల్, గ్రామ సినియర్ నాయకులు బైండ్ల శివరాజయ్యా, బాసరాజు, దండు మహేష్, సాయిబాబా, ఎరుకల రాజు, ఎరుకల బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..



## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి సన్మానం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షులు రామ్ సారయ్య మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి పవిత్రను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. హుజురాబాద్ పట్టణంలో ప్రజా సంఘాల దళిత సంఘాల ఆధ్వర్యం,లో జరిగినసన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ హాజరై రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి సంఘాన్ని వేదికగా చేసుకొని దళిత సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైన తీసుకురావడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సభాధ్యక్షులుగా వేల్పుల రత్నం నిర్వహించగా,ఇట్టి కార్యక్రమంలో బొడిగె మల్లయ్య, మట్టెడ ప్రకాష్, అంబాల రవీందర్, కట్కూరి రాజేందర్, రామ్ రాజేశ్వర్ ,వేల్పుల ప్రభాకర్ ,బత్తుల రాజలింగం, బొడ్డు ఐలయ్య, మాడుగుల ఓదెలు, మొలుగూరి కొమరయ్య ,మోరే సతీష్ ,తిప్పారపు భువనచంద్ర ,ఇమ్మడి వేణు ,రొంటాల కుమారస్వామి, శనిగరం భాస్కర్, ఇమ్మడి రాజయ్య, దాట్ల ప్రభాకర్ పాల్గొన్నారు





## జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ఎండీ.అవేస్ రెహమాన్ చీస్తి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా భువనగిరికి చెందిన ఎండీ.అవేస్ రెహమాన్ చీస్తి శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో ఆయన చార్జి తీసుకున్నారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్,ఆర్డీవో కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,చిక్కుల వెంకటేష్,భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,భువనగిరి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,నాయకులు మాద శంకర్ గౌడ్,సామల ప్రవీణ్ రెడ్డి,ఆమిదాల శ్రీకాంత్ గౌడ్,రంగొల్ల వంశీ ముదిరాజ్,అప్రోచ్,శ్రీధర్ మరియు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్- 9 ఎత్తిపోతల నుంచి సాగు నీరు విడుదల

### మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాలె సామ్యుల్

(మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్)

మునగాల మండల పరిధిలో బరఖాత్ గూడెం లో నాగార్జున సాగర్ కెనాల్ ప్రక్కన ఉన్న ఆర్- 9 ఎత్తిపోతల పథకంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాలె సామ్యుల్ స్విచ్ ఆన్ చేసి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా స్కీం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోటార్లు ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో సాగునీరు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి రైతులు సంహరించాలిని అయన కొరారు.ఈ కార్యక్రమంలో రైతులు విజయ్,నాగుల్ పాషా, ఆర్- 9 ఎత్తిపోతల పథకం పంపు ఆపరేటర్ లు పందిరి శీనివాసరెడ్డి,డి, శ్రీనివాసరెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## కురవి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఔదార్యం

**- బాలపాల గ్రామనికి చెందిన చిన్నారులు గోల్కొండ సుమలత, నాగమణి 20000 రూపాయిల సహాయం అందజేత.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబాబాద్ జిల్లా మీడియా కథనాల ద్వారా తల్లి తండ్రులు చనిపోయి ఆర్థికంగా ఏమి లేక అమ్మమ్మ దగ్గర ఉంటున్న చిన్నారుల బాధ తెలుసుకున్న కురవి పోలీస్ సిబ్బంది అందరు కలిసి 10000 రూపాయిలు సహాయం చేయగా, %ూఱ% సతీష్ 10000 రూపాయిలు సహాయం అందిచడం తో మొత్తం కలిపి 20000 రూపాయిలు ను వారి బ్యాంకు అకౌంట్స్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి బలపాల గ్రామం చిన్నారుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారికీ దయిర్యం చెప్పి వారికి ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్స్ మరియు ఫ్రూట్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రంలో ఏఎస్ఐ సదయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెచ్ సి వెంకటయ్య పిసి బద్రు, పిసి బి రమేష్, పిసి కాశీరం, పిసి యాకేష్, డబ్ల్యూ పిసి శ్రావణి గ్రామ పెద్దలు వెంకటనారాయణ, పాల్గొన్నారు



## అన్ని గ్రామాలలో బూత్ నూతన అధ్యక్షులను ఎన్నుకోవాలి

### బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ నూతన అధ్యక్షులను ఎన్నుకోవాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పడమటి జగన్మోహన్ రెడ్డి పార్టీ మండల బాధ్యులకు సూచించారు.శుక్రవారం రోజున పార్టీ మండల శాఖ అధ్యక్షుడైన గుండ్ల రాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.క్రియాశీలక సభ్యత్వాలను గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిక్క కృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బసవయ్య,చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం,పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ తో పాటు జీ.విజయ్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన బీర్ల అయిలయ్య.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గౌరారం బిక్షపతి ఐరన్ దుకాణం ప్రమాదవశాత్తు (కరెంటు షాక్ తో )దగ్ధం కావడంతో, సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు, ప్రమాదవశాత్తు కాలిపోయిన సామాగ్రిని అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అదేవిధంగా2.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్యయాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శీలం కస్తూరి గారి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు కాంగ్రెస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి ఆలయ నూతన

## చైర్మన్ గా కొర్ను రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులు అందరు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్ ను ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాఆశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ను రవీందర్ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,చందు నాగన్న, నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కొర్ను కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య దిలీప్,జనార్ధన్,మాజీ జెడ్పీ టీసీ బండి వెంకటరెడ్డి,బండి శ్రీను,గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,తదితరులు ఘనంగా సత్కరించారు.



## జన్నారం అటవీ డివిజన్ కార్యాలయంలో

## ఉన్న ఫర్నిచర్ జప్తు చేసిన కోర్టు అధికారులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13 ఖానాపూర్ నియోజకవర్గంలోని కవ్వాల్ అభయ అరణ్యం పులుల రక్షిత ప్రాంతంలోని జన్నారం మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో గోదావరిఖని లేబర్ కోర్ట్ ఆదేశాల మేరకు లక్షట్ పేట కోర్టు అధికారులు, ఎండి యూసిప్, ( బెలీఫ్) ప్రాసెస్ సర్వేయర్లు సాయికుమార్ సంధ్యారాణి శుక్రవారం ఎఫ్డిఓ కార్యాలయంలో ఉన్న, ఫర్నిచర్ ను సీజ్ చేశారు, జన్నారం డివిజన్ కార్యాలయంలో అనిమల్ ట్రాకర్ గా విధులు నిర్వహిస్తున్న బియ్యాల లింగయ్య ను అటవీ డివిజన్ అధికారులు తొలగించడంతో తాను నష్టపోయానని గోదావరిఖని లేబర్ కోర్టును ఆశ్రయించగా లేబర్ కోర్టు, 18 జూన్ 2024 మళ్లీ విధులలో తీసుకోవాలని డివిజన్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో తిరిగి మళ్లీ బియ్యాల లింగయ్య కోర్టును ఆశ్రయించారు,.. డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడం తో బియ్యాల లింగయ్య ను విధులలో తీసుకోకపోవడంతో అటవీ డివిజన్ కార్యాల యంలో ఉన్న ఫర్నిచర్ సీజ్ చేయాలని కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారు, ఈ మేరకు అధికారులు కార్యాలయంలో ఉన్న్ను ఫర్నిచర్ టేబుల్లు కుర్చీలు కంప్యూటర్లు బీరువాలు ఒక మహీంద్రా జీప్ ఇతర సామాగ్రి సీ జ్ చేసి కోర్టుకు తరలించారు.

# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలేది ?

### టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరాండం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డి. ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి



రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, సోమ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్ వివిధ మండలాల బాధ్యులు, ఘనపురం బిక్షపతి, ఎస్ రామలింగారెడ్డి, వై యాకయ్య కే వెంకటేశ్వర్లు, ఏ బాబురావు, వి విజయరాజ్, గోనె కార్తీక్, విఎండి రఫీక్, దబ్బ నరేష్,జి చంద్రమౌళి జి ప్రకాశం, కొత్త వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో నూతన డైట్ మెనూ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

### నాణ్యమైన ఆహారం, శుభ్రమైన తాగు నీరు అందించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)

ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లో కొత్త డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం వసతి గృహాల ప్రత్యేక అధికారులు, వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వసతి గృహాల్లోని విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహార మెనూను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని అన్నారు.ఈనెల 14న జిల్లాలోని 110 సంక్షేమ హాస్టల్లలో నూతన డైట్ విధానాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలని వెల్ఫేర్ అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని హాస్టల్లలో శుభ్రమైన నీటితో వంట చేయాలని, పారిశుధ్యం నిర్వహణ సరిగ్గా ఉండాలని అన్నారు. నూతన మెనూ విధానాన్ని హాస్టల్లో ప్రదర్శించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నాణ్యమైన సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేయాలని అన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శు



భ్రపరచాలని, సోలార్ వాటర్ హీటర్లను మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు హాస్టల్లను తప్పనిసరిగా సందర్శించాలని, విద్యార్థుల హాజరును పరిశీలించాలని అన్నారు. హాస్టల్లలో మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వసతి గృహాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారుల పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే క్షేత్రస్థాయిలో

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలి

### సర్వే కోసం (113) మంది సూపర్వైజర్లు, (547) మంది సిబ్బంది

### సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలనకు జిల్లాస్థాయి ప్రత్యేక అధికారుల నియామకం

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13 మహబూబాబాద్ జిల్లాలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి,అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు, శుక్రవారం సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు,ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేస్తున్న సర్వే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని, ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించుటకు వారికి సంబంధిత లాగిన్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రామపంచాయతీలు,వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన కార్యక్రమాన్ని ఖచ్చితమైన సమాచారం సేకరించి పూర్తిచేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మోడల్ గృహాలను అన్ని మండల కేంద్రాలలో నమూనా ఇండ్లను నిర్మించడం జరుగుతున్న న్నారు, ఇప్పటికే జిల్లాలో (487) గ్రామపంచాయతీ (82) పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగిందని, వారిని సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారు ప్రభుత్వ సూచనల ప్రకారం బిపిఎల్ కార్డు వర్గం, ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు,



కులం,చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించతలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేస్తున్నారని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు (5748) దరఖాస్తులను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, మిగతా దరఖాస్తులను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. సర్వే చేస్తున్న క్రమంలో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, గ్రామ,పట్టణ,వార్డు స్థాయిలో చేస్తున్న సర్వే వివరాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో గృహ నిర్మాణ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలుకు జిల్లా యంత్రాంగం పక్కాగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్లలో ఫీజుల దోపిడిని అరికట్టాలి. పి వై ఎల్ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్లలో ఫీజుల దోపిడీ కొనసాగుతుందని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ )రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, ఎలకంటి రాజేందర్ లు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రైవేటు హాస్పిటల్ పై టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి అక్రమంగా నడిపిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులను మూసివేయాలని అలాగే వివిధ రోగాలతో అనారోగ్యానికి గురై హాస్పిటల్కి వచ్చిన రోగుల దగ్గర ఇష్టానుసారం టెస్టులు, స్కానింగ్ ల పేరుతో విచ్చలవిడిగా ఫీజులు దండుకుంటున్నారని ఇక మెడికల్ మాఫీ అయితే చెప్పటానికే వీల్లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాలలో పట్టణ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో జనరిక్ మందులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు అలాగే ప్రైవేట్ హాస్పిటల్లో ఫీజుల పట్టికను ఏర్పాటు చేయాలని డాక్టర్ల యొక్క అర్హతలను బోర్డులు పెట్టాలని డిమాండ్ చేశారు. యువత చెడు మార్గాలకు పోకుండా పారదర్శకంగా ఎప్పటికప్పుడు ఉద్యోగాల ఖాళీలను శ్వేత పత్రం విడుదల చేసి రిపేర్ అవ్వటానికి తగు సౌకర్యాలను కల్పించాలని కోరారు. డ్రగ్స్ మరియు మద్యం పానం




నిషేధం మాటలకే మిగులుతుంది తప్ప ప్రభుత్వం సరైన విధానంతో ముందుకు పోవడం లేదని విమర్శిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం మద్యాన్ని పూర్తిగా నిర్మూలన చేయాలని అలాగే డ్రగ్స్ వాడకాలపై నిగాపించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ రంగ సంస్థలలో రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, నోముల భానుచందర్, బట్టు చైతన్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ముందడుగు - అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 10వ తరగతి విద్యార్థులకై జిల్లా వ్యాప్తమూడు నెలల ప్రేరణ కార్యక్రమ ప్రారంభం విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విదార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ టోప్పో ఐ.ఏ.ఎస్ అన్నారు. శుక్రవారం నాడు కలక్టరేట్లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమ రూపకర్త సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వి నియోగపరచుకోవాలని తెలి




పారు. అనంతరం అతిధులు కార్యక్రమ పోస్టర్లు, బ్యానరు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్. వి .ఎలియా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం14,డిసెంబర్,2024

## నూతన గ్రంథాలయ చైర్మన్
## ఆవైస్ ఉర్ రెహమాన్ చిస్తి ప్రమాణ స్వీకారం. ఘనంగా సన్మానం.





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

జిల్లా కేంద్ర గ్రంథాలయం యాదాద్రి భువనగిరి. ఈరోజు భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి గారి అధ్యక్షతన సమావేశం జరిగినది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే గంగాధర్ , భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి , భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేశం , ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగినది.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలో గల జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రిభువనగిరిజిల్లా,
భువనగిరినియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ డిసెంబర్.13

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ ప్రమాణ స్వీకారంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## రేపే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహాబూబాబాద్ జిల్లాలో రేపు అనగా 14-12-2024న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ కక్షిదారులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్దతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే మన చేతిలో ఉన్న అత్యున్నతమైనటువంటి ఆయుధమైన లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతోప్రశాంతమైనజీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్ మాట్లాడుతూ పెద్దమొత్తంలో కేసులను రాజీపరుచుకుని కలిసిమెలిసి జీవించాలని అదేవిదంగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.




## ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అవగాహన కార్యక్రమం
### -పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

యాదాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇల్లు కేటాయించలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షలతో ఇల్లు కట్టే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.





## అయ్యప్ప పూజకు ఆహ్వానం....

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13: ప్రతినిధి

శ్రీధర్ గురు స్వామి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఉదయం 9 గంటలకు మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో సంజయ్ నగర్ కాలనీలో జరగనున్న అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజకు రావాలంటూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిగిరి రాజు మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు రవికుమార్, మిర్యాల రామచంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, అయ్యప్ప స్వామి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేస్తారా?

**- ప్రజాపాలనలో పోలీసు వ్యవస్థ పనితీరుకు ఇదే నిదర్శనం.**
**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఏఐకేఎంఎస్ డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో లగచర్ల ఘటన కేసులో రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్న హీర్యా నాయక్ ను పోలీసులు బేడీలు వేసి వైద్యానికి తీసుకెళ్ళడం దుర్మార్గపు చర్య. లగచర్లతో సహా ఐదు గ్రామాలకు చెందిన1300ఎకరాల భూములను ఫార్మాకంపెనీలకోసం తీసుకోవడానికి ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఉద్యమానికి తలొగ్గి దాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించింది. అదే సందర్భంలో అధికారులపై దాడి చేశారనే కేసుని మాత్రం ఉపసంహరించకోకుండా వందమందికి పైగా రైతులను జైల్లో నిర్బంధించింది. నిజాయితీ ఉంటే ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అదే సందర్భంలో రైతులపై పెట్టిన కేసులను కూడా ఉపసంహరించుకోవాలి.

అలా ఉపసంహరించుకోకుండా ఆ రైతులను జైల్లో నిర్బంధించి, అందులో అనారోగ్యంతో ఉన్న హీరియానాయక్ అనే గిరిజన ఖైదీకి బేడీలు వేసి వైద్యానికి తీసుకువెళ్లడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఉంది. ప్రజా పాలన పేరుతో ప్రజాస్వామిక హక్కులను ఏడో గ్యారెంటీగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఇథనాల్ పరిశ్రమ, ఫార్మా కంపెనీల పేరుతో గత ప్రభుత్వ వరవడిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వేల ఎకరాల భూములను సేకరించే పనికి పూనుకుంటున్నది. గ్రామసభలతో, ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండానే బలవంతపు సేకరణ చేయడాన్ని రైతులు అడ్డుకుంటున్నారు.

లగచర్ల,దిలావర్ పూర్ లాంటిచోట్ల పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించారు. అలాంటి రైతు ఉద్యమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన పోలీసు వ్యవస్థ పనితీరులో ఎలాంటి మార్పు రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్కౌంటర్లు, నిర్బంధాలు యధావిధిగానే కొనసాగుతున్నాయి. తాడ్వాయి, కరకగూడెం, చర్ల తదితర చోట్ల ఎన్కౌంటర్ల పేర పదుల సంఖ్యలో ఆదివాసి గిరిజనులను హత్య చేశారు. ముఖ్యమంత్రితో సహా మంత్రుల పర్యటన సందర్భంగా ప్రజా సంఘాల, పార్టీల నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టులు చేయడం కొనసాగుతూనే ఉంది.

పరామర్శకుసైతంవెళ్ళనీయకుండాఅడ్డుకుంటున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జైల్లో ఉన్న రైతుకు బేడీలు వేసి వైద్యానికి తీసుకెళ్ళారు.ఈచర్య పౌర హక్కుల ఉల్లంఘనకు,రాష్ట్రంలో పోలీసుల పనితీరుకు పరాకాష్టగా నిలిచింది.

దీనిపై వెంటనే తగిన చర్య తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం కోరుతున్నది. లగచర్ల ఘటనలోరైతులపైపెట్టినకేసునుఉపసంహరించుకోవాలని,లగచర్ల కేసులో జైల్లో ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తున్నది...

అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)




# డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలి

**- డిఎంజెయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ,డీపీఆర్ ఓ కు వినతి పత్రం**
**- డి ఎం జె యూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13:

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల కు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు. శుక్రవారం డిఎంజెయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని ఆవేదన చెందారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని గుర్తు చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ పనిచేస్తుందన్నారు. ఐక్యత, ఆచరణ నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల లో డిజిటల్ మీడియా ముందుకు పోతుందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. పైన తెలిపిన, తదితర డిమాండ్ ల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కృషి చేస్తుందని, సమస్యలని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం జె యూ జిల్లా సీనియర్ నాయకులు కల్లూరు ప్రభాకర్, పోరండ్ల లక్ష్మయ్య, బండారి పవన్, మాదాసు మహేష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు వైద్య సేవలను అందించుటలో జాతీయ కార్యక్రమాలను జిల్లాలో 100% అమలు జరిగేలా చూడాలి
### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.జి. మురళీధర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13

మహబూబాబాద్, జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ జి మురళీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నూతనంగా వచ్చిన వైద్యాధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ,అన్ని జాతీయ కార్యక్రమంలో భాగంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, చైల్డ్ హెల్త్ ఇమ్యూ నైజేషన్ , అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం, నేషనల్ మలేరియా ప్రోగ్రాం, నేషనల్ టిబెర్క్యులోలిసిస్ కంట్రోల్ ప్రోగ్రాం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, లెప్రసీ, ప్రోగ్రాములు సమీక్షిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ తగ్గించాలని, గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించాలని, ఆ సంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ లను 30సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్షించాలని పేర్కొనడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ అందించాలని 100% అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, క్షయ వ్యాధి ప్రోగ్రాం సమీక్షిస్తూ రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేసి, క్షయ వ్యాధి ఉన్నట్టయితే ఆరు నెలలు మందులు వాడినచో క్షయ వ్యాధి నయమగునని పేర్కొన్నారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ రాగి వర్ణం కలిగి, స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వైద్యాధికారిని సంప్రదించాలిని అన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని వైద్యాధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డి డి ఎం సోమిత్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.





# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్డిసెంబర్.13,

భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు.వారికి దేవాలయ అర్చక స్వాములు మేళ తాళ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.శ్రీవారి దర్శనానంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని శ్రీమాన్ మానేపల్లి రామారావు కుటుంబం ప్రాచీన సంస్కృతి వాంగ్మయం ఉట్టిపడేలా అద్భుతమైన శిల్పకళా నైపుణ్యంతో నిర్మించారని,మరియుఈ దేవాలయం తెలంగాణ తిరుపతి గా ప్రసిద్ధికెక్కుతుందని తెలిపారు.దేవాలయ నిర్మాతలకు శుభాభినందనలు తెలియజేశారు.గవర్నర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి,ఎస్సీ సెల్ వేముల అశోక్,యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ చందా మహేందర్ గుప్తా,రూరల్ మండల అధ్యక్షులు చీరుక సురేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్,మాటూరి అనిల్ లు మరియు స్థానిక బిజెపి కార్యకర్తలు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రిభువనగిరిజిల్లాడిసెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భువనగిరిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును శుక్రవారం రోజున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి సందర్శించి,పరిశీలించారు.
ప్రభుత్వమార్గదర్శకాలనుతప్పనిసరిగా పాటించాలని,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి,ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం డిసెంబర్ 13

124అల్విన్‌కాలనీడివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మేడ్ ఎక్స్ రోడ్ వద్ద స్పీడ్ కంట్రోల్ బుల్లర్స్ ను ఏర్పాటు



డిసెంబర్ 13
జనసముద్రంన్యూస్ చింతపల్లి:

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్ వద్ద నాగార్జునసాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలుఅధికవేగం గాప్రయాణిస్తుండడంతో పాదచారులకు వృద్ధులకుమహిళలకు,పాఠశాల విద్యార్థులకు రోడ్డు దాటాలంటే ఇబ్బందిగా ఉండడంతో పాటు వారాంతపు సెలవు దినాలలో వాహనాలు అధిక వేగంతో రావడం వల్ల ఇబ్బందికరంగా మారడంతో చింతపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిక్కొండ సాయిరాం పోలీస్ శాఖకు సహకరించడంతో శుక్రవారం చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య ఆధ్వర్యంలో స్పీడ్ కంట్రోల్ బుల్లర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది.

## అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన హరీష్ రావు



- అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు?

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం డిసెంబర్ 13

సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం.
దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే.. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు?
రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు?
అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి.
ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి?
చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు – హరీష్ రావు...

## జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణకి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి హాజరు కావాలి

- పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి
- జిట్టా అభిమానులు చింతల లక్ష్మీనారాయణ



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భువనగిరి ముద్దుబిడ్డ తేదీ 14.12.2024 రోజున స్వర్గీయ శ్రీ జిట్టా బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా
విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండితెలంగాణఉద్యమ నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా జిట్టా అభిమానులు కోరారు. శుక్రవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో చింతల లక్ష్మీనారాయణ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు సోమరం శంకర్,పాశం శంకర్ రెడ్డి,కడెం సాయిలు,గాండ్ల రవి,మద్దూరి జంగయ్య,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



నేడు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలిసిన YSRవిద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మతి హనుమంత రెడ్డి.





వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలిసిన బెలుగుప్ప మండల ప్రధాన కార్యదర్శి బోడిమల్ల రవీందర్ రెడ్డి.

## భారత రాష్ట్రపతి చేతుల మీదుగా దేశంలో ఉత్తమ పంచాయతీ అవార్డు పొందడం పై మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 13
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

జాతీయ పంచాయతీ అవార్డు లలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ కి మహిళా స్నేహపూర్వక అవార్డులో భాగంగా దేశంలో 2 అవార్డు సాధించి భారత రాష్ట్రపతి చేతుల మీదిగా స్వీకరించి తేదీ 13-12-24 రోజున హైద్రాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటి కమ్యూనికేషన్ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , మంథని డిఎల్ పి ఓ కొమ్మెర సతీష్ కుమార్, మంథని ఎంపీడీవో పూర్ణ చందర్ , ఎంపీఓ శేషయ్య సూరి జూలపల్లి ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి రాంకిశోర్ డిపిఎం రజాక్ మర్యాదపూర్వకముగా కలిశారు.మంత్రి శ్రీధర్ బాబు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రానున్న కాలంలో పెద్దపల్లి జిల్లాకి ఎక్కువ అవార్డులు తీసుకువచ్చి దేశ స్థాయిలో పెద్దపల్లి జిల్లాకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

## వెంకన్న సన్నిధిలో ఘనంగా హనుమత్ వ్రతం





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 13: ప్రతినిధి మార్గశిర మాసం శుద్ధ త్రయోదశి నీ పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో వేంచేసి ఉన్న శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం మార్గశిర శుద్ధ త్రయోదశి సందర్భంగా సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి విశేష ఫలరస సహిత పంచామృత అభిషేకం ను ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు తులసి వెంకట రమణా చార్యులు నిర్వహించినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.అభిషేకానంతరం ఆంజనేయ స్వామి వారికి సిందూర పూజ, విశేష వస్త్ర, పుష్ప అలంకరణ , వడమాల, అప్పాల మాల సేవలు నిర్వహించారు .ఉదయం 10 గంటలకు హనుమత్ వ్రతం ను పంపానది జలఆహ్వాన కలశ పూజ, సువర్చల సహిత సపరివార దేవాతా ఆహ్వానం ను చేసి హనుమత్ వ్రతం ను ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా నివేదన , మంత్రపుష్పం, మంగళ నీరాజనం చేశారు భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 47 ఏళ్లుగా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా..

- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



జనసముద్రం న్యూస్ అశ్వరావుపేట.

నా రాజకీయ జీవితంలో 47 ఏళ్లుగా దమ్మపేట అశ్వరావుపేట ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశానని, ఆది నుంచి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ఎజెండాగా ముందుకు సాగుతున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలో అల్లిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనం,రూ. 29 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రహదారితో పాటు కల్వర్టు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం అల్లిపల్లి గ్రామంలో గ్రామస్తులు స్వయంగా నిర్మించుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఎన్నో పదవులను కట్టబెట్టిన సొంత మండలం దమ్మపేట అభివృద్ధి కోసం ఆది నుంచి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. దమ్మపేట, అశ్వరావుపేట ప్రజల ఆశీర్వాదం వల్లనే ఈరోజు అన్ని ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగే భాగ్యం కలిగిందన్నారు. ఇక్కడి రైతులు పామాయిల్ రంగంలో రాణిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని చూసి పక్క రాష్ట్ర ప్రజలు సైతం మెచ్చుకుంటున్నారని, దమ్మపేటను ఆ రోజుల్లోనే ఆదర్శంగా తీర్చిదిద్దామని స్వయంగా ఎన్టీ రామారావు అభినందించారని చెప్పారు.
ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని గిరిజనుల భూముల్లో గిరిజనలే వ్యవసాయం చేసుకోవాలని, గిరిజనేతరులు సాగు చేయడానికి వీలులేదని అన్నారు. ఇక్కడ రైతులు ఎవరి భూముల్లో వారే సాగు చేసుకుంటున్నారని వాటికి హక్కు కల్పించాల్సిన అవసరం అధికారులకు ఉందన్నారు. దశాబ్దాలుగా రాజకీయ రంగంలో కష్టపడి పని చేస్తూ ప్రజలకు కావలసిన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులను కల్పించి వారి అవసరాలను తీర్చానని మంత్రి అన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం మరిన్ని నిధులను తీసుకువచ్చి ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు.....
అనంతరం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా రైతులకు అవసరమైనటువంటి గ్రావెల్ రోడ్లు, మెటల్ రోడ్లు వేయడానికి గాను సుమారు 25 కోట్ల 66 లక్షల 48 వేల 375 రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మంజూరు అయిన పనులు అన్నిటిని మార్చి నెల లోపల పూర్తి చేయాలన్నారు. ఇంకా ఎవరైనా రైతులు తమ పొలాలకు వెళ్ళు పొలం బాట అవసరమైనచో సంబంధిత ఎంపీడీవో కార్యాలయం లేదా పంచాయతీ కార్యాలయాల్లో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి ,కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీరాజ్ కాశయ్య,ఆలపాటి ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 13
శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 1 కోటి 43 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, మస్జీద్ బండ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల నుండి సైబర్ మీడోస్ వరకు నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, యాదా గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ రామ్ బాబు, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, పద్మ రావు, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్ర శేఖర్, వెంకట్ రెడ్డి, బస్వయ్య, కుటుంబరావు, సత్యనారాయణ, మూర్తి, మహిళలు భాగ్యలక్ష్మి, సౌజన్య, సుజాత, కళ్యాణి, లక్ష్మి, కుమారి, జయమ్మ,తదితరకాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యకు వినతి పత్రం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకం క్రింద జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు నివాస యోగ్యకరమైనటువంటి ఇండ్ల స్థలాలు అందజేసి, ఇందిరమ్మ గృహ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించి ఇండ్లు కట్టించి ఇవ్వాలని,చాలామంది జర్నలిస్టులు అద్దె గృహాల్లో ఉంటూ దయనీస్థితిలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని గృహ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.
వారితో పాటు జర్నలిస్ట్ లు వెంకటేష్,హనుమంతు, సందీప్‌రెడ్డి,సంతోష్,నరేందర్ పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ కొరకు చివరి తేదీ 16 డిసెంబర్

- ఎక్సలెంట్ హై స్కూల్ చొప్పదండిలో స్పెషల్ అడ్మిషన్స్ డ్రైవ్ జరుగుచున్నవి
- భక్తు విజయ్ కుమార్, కో ఆర్డినేటర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ఒకే సంవత్సరంలో చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్ లో అడ్మిషన్స్ జరుగుచున్నవని కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశల కోసం తేది: 16.12.2024 వరకు స్పెషల్ డ్రైవ్ జరుగుచున్నాయని తెలిపారు. ఈ సర్టిఫికెట్ కలవారు పైచదువులకు, ప్రమోషన్స్ కి అర్హులు. చదువుకునే వారికీ సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు. అడ్మిషన్ కొరకై ఒక ఫోటో ఆధార్ కార్డు, టిసి ఒరిజినల్, క్యాస్ట్, సెల్ నంబర్, ఇంటర్ మీడియేట్ కి ఫోటో, ఆధార్, టెన్త్ మెమో, క్యాస్ట్, సెల్ నెంబర్ తో సంప్రదించాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఎక్స్ లెంట్ హై స్కూల్ 9848947288 ,9652608597 నంబర్ లను సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram